# Breast cancer awareness programme

American cancer care hospital surgeon Dr Aneela was invited by the NSS unit of the college to educate the faculty and students of symptoms, diagnosis, and prevention of breast cancer amongst women. The programe was aimed addressing the issue of breast cancer amongst women in the demanding lifestyle era. The women are often presented with stressful routine trying to manage work and home, these super women of new age sometimes do not find time to take care of their bodies and end up either ignoring physical signs of illness or delaying the diagnosis due to lack of time to visit doctors. The college made an attempt through NSS to bring the doctor at the workplace to make sure that the working teaching and non-teaching women staff were aware of the needs of taking care of their physical bodies while the young girls were aware well in advance of the dangers of certain lifestyle habits that may lead to future illness.











# ప్రపంచ వ్యాప్తంగా ప్రభావితం చేస్తున్న రొమ్ము క్యాన్సర్ :డా పి అనీల

**ఉంగుటూరు, ఉదయతార :** రొమ్ము క్యాన్సర్ ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తుందని డా పాటిబండ్ల అనీల అన్నారు. ఉంగుటూరు మండలం,తేలప్రోలు లోని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఉమెన్ ఎంపవర్మెన్ అండ్ గ్రీవెన్స్ సెల్ వారి ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డా అనీల మాట్లాడుతూ ప్రస్తుతం రొమ్ము క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తుందని అన్నారు. ఈ వ్యాధి గురించి అవగాహన పెంచడానికి సదస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ క్యాన్సర్ పట్ల విద్యార్థినులు అవగాహన పెంచుకోవాలన్నారు. దీని నివారణ, రోగ నిర్ధారణ, చికిత్స, నివారణ చర్యల గురించి విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం, ప్రిన్సిపాల్ డా. జి. వి. కె. ఎస్.వి. ప్రసాద్ , డబ్ల్యు వి జి సి కన్వీనర్ డా. రెబ్బా భార్గవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేన్సర్‌పై అవగాహన అవసరం

**ప్రజాశక్తి-ఉంగుటూరు :** రొమ్ము కేన్సర్‌ను అవగాహనతో నిర్మూలించవచ్చని డాక్టర్ పాటిబండ్ల అనీలా అన్నారు. శుక్రవారం తేలప్రోలు ఉషారమా ఇంజనీరింగ్ కళాశాల, ఉమెన్ ఎంపవర్మెన్ అండ్ గ్రీవెన్స్ సెల్ వారు, రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న డాక్టర్ అనీల మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తుందని, ఈ వ్యాధి గురించి అవగాహన అవసరం అని అన్నారు. దానితోపాటు ఆత్మ విశ్వాసంతో వ్యాధిని గుర్తించి ఎదుర్కొనే ధైర్యం ఉండాలన్నారు. రోగ నిర్ధారణ, చికిత్స, నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్, శ్రీ సుంకర రామబ్రహ్మం, ప్రిన్సిపాల్ డా. జి. వి. కె. ఎస్.వి. ప్రసాద్, ప్రోగ్రాం కన్వనర్ డా. రెబ్బా భార్గవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొ న్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ అనీల

**ప్రజాశక్తి-కంకిపాడు :** లయన్స్ క్లబ్ కంకిపాడు ఆధ్వర్యంలో గొడవర్రు హైస్కూల్‌లో జరిగిన క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. లయన్ బొబ్బా హరినాధబాబు, జిల్లా కోఆర్డినేటర్ నాగమల్లేశ్వర రావు లు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గోవిందరావు, జిల్లా అదనపు కార్యదర్శి హెడ్ మాస్టర్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

# రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న డాక్టర్ పాటిబండ్ల అనీల

**ఉంగుటూరు,అక్టోబరు 25 (ఆంధ్ర ప్రభ):** మహిళలు రొమ్ము కాన్సర్‌పై అవగాహన పెంపొందించుకోవాలని డాక్టర్ పాటిబండ్ల అనీల అన్నారు. రొమ్ము కాన్సర్ మాసోత్సవం సందర్భంగా ఉమెన్ ఎంపవర్‌మెంట్ అండ్ గ్రీవెన్ సెల్ ఆద్వర్యంలో కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పాటిబండ్ల అనీల ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రొమ్ము కాన్సర్ ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తుందన్నారు. ఈ వ్యాధి పట్ల అప్రమత్తతో ఉండాలని, తొలిదశలోనే గుర్తించి నివారణకు తగు చికిత్స తీసుకోవాలని సూచించారు. రొమ్ము కాన్సర్ రావడానికి గల కారణాలు, రోగ నిర్ధారణ, చికిత్స, రోగనివారణ చర్యలగురించి విద్యార్థినులకు వివరించారు. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవికెఎస్వి ప్రసాద్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ అండ్ గ్రీవెన్ సెల్ కన్వీనర్ డాక్టర్ రెబ్బా భార్గవి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

26/10/2024 | Krishna | Page : 14
Source : https://epaper.prabhanews.com

ABN ఆంధ్రజ్యోతి

# కేన్సర్‌పై అప్రమత్తత అవసరం

## డాక్టర్ పాటిబండ్ల అనీల



**ఉంగుటూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి):** రొమ్ము కేన్సర్‌పై మహిళలకు అవగాహనతో కూడిన అప్రమత్తత అవసరమని ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణురాలు (క్లినికల్ అంకాలజిస్ట్) డాక్టర్ పాటిబండ్ల అనీల అన్నారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ అండ్ గ్రీవెన్స్ సెల్ (డబ్ల్యూఈజీసీ) ఆధ్వర్యంలో శుక్రవారం తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో బ్రెస్ట్(రొమ్ము)కేన్సర్‌పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రెస్ట్ కేన్సర్ కారణాలు, లక్షణాలు, రోగనిర్ధారణ, నివారణ చర్యలు, చికిత్సా విధానాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన ప్రతి మహిళ బ్రెస్ట్ కేన్సర్ పరీక్షలను చేయించుకోవాలన్నారు. వ్యాధి లక్షణాలను స్వీయపరీక్షల ద్వారా గుర్తించవచ్చునన్నారు. చైర్మన్ సుంకర రామబ్రహ్మం, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకేఎస్‌వీ ప్రసాద్, రెబ్బా భార్గవి, అధ్యాపకులు పాల్గొన్నారు.